
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 235 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.22.03.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# నేడు రైతుభరోసా నిధులు విడుదల

నంగునూరు.అమృత్ తెలంగాణ: నేడు (ఆదివారం) సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రైతులకు రూ.3600 కోట్ల రైతుభరోసా నిధులు విడుదల కానున్నాయని మార్కెటింగ్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తాను వ్యవసాయ శాఖ మంత్రి అయిన తర్వాత మొదటి సంతకం ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసమే చేశానని అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలోని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలో ఆయన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. ఈ ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ రాష్ట్రంలోనే ముఖ్యమైందని అన్నారు. 32 ఎకరాల విస్తీర్ణంలో రూ.300 కోట్లను ఈ ఫ్యాక్టరీకి ఖర్చు చేసినట్టు చెప్పారు. అతి తక్కువ సమయంలో 16 నెలల్లోనే పూర్తి చేసిన దేశంలోనే మొదటి ఫ్యాక్టరీ ఇది అని అన్నారు. గతంలో రాష్ట్రంలో ఎక్కడ ఆయిల్‌పామ్ సాగు చేసినా అశ్వారావుపేటకి తీసుకెళ్లాల్సి వచ్చేదని తెలిపారు.

అందుకే సిద్దిపేట జిల్లాలో తక్కువ సమయంలో ఈ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టామన్నారు. మల్లన్నసాగర్ రాకముందే ఇక్కడ మొక్కలు నాటినట్టు తెలిపారు. కాళేశ్వరానికి జీవనాడి ఎల్లంపల్లి అని.. ఎక్కడి నుంచి ఎక్కడికి నీళ్లు తరలించాలన్నా ఇదే కీలకమని చెప్పారు. అలాంటి ఎల్లంపల్లిని నిర్మించింది కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. ఎల్లంపల్లి నుంచి మంచి నీళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తే.. స్విచ్‌ను వేరే ప్రభుత్వం వాళ్లు నొక్కారన్నారు. కేంద్రం రాష్ట్రాలకు వాటాగా, హక్కుగా రావాల్సిందే ఇస్తోందని, అందులో వారు అదనంగా ఇచ్చేది ఏముంటుందని ప్రశ్నించారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయినప్పటి నుంచే ఆయిల్‌పామ్ సాగును తాను ప్రమోట్ చేశానని చెప్పారు.

గత ప్రభుత్వంలో ఎన్నికలు వచ్చినప్పుడల్లా నాలుగు టర్మ్‌లలో డబ్బులు వేయడం వల్ల రైతుపై రుణభారం పడిందన్నారు. తాము అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ చేశామన్నారు. పార్లమెంట్, ఉపఎన్నికలు, పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పే.. రెండేండ్లలో రేవంత్‌రెడ్డి ఏం చేశారో చెప్పడానికి నిదర్శనమని అన్నారు. తొమ్మిది రోజుల్లో రూ.9వేల కోట్లను రైతుల ఖాతాలో జమ చేసిన ఏకైక ప్రభుత్వం తమదని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన రూ.8.50 లక్షల కోట్ల అప్పుకు రూ.7 వేల కోట్లు వడ్డీనే కట్టాల్సి వస్తోందన్నారు.



గత ప్రభుతంలో ఎన్నో హామీలు విస్మరించారని, దళితులకు మూడెకరాలు, దళితబంధు ఇవ్వలేదని అన్నారు.

కానీ తమ ప్రభుత్వం ఏర్పడిన 48గంటల్లోనే మహాలక్ష్మీ ద్వారా మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించిందన్నారు. రైతాంగ మహోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా నేడు జరిగే ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం కార్యక్రమానికి రైతులు భారీ సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఆయిల్ ఫెడ్ చైర్మెన్ జంగా రాఘవరెడ్డి, సీడ్స్ కార్పొరేషన్ చైర్మెన్ అన్వేష్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తూంకుంట ఆంక్షారెడ్డి, సిద్దిపేట నియోజకవర్గం ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**ఈ ఆయిల్‌పామ్‌కి తుమ్మల బ్రాండ్ అంబాసిడర్ : మంత్రి పొన్నం**

తెలంగాణలో ఆయిల్‌పామ్ అభివృద్ధికి తాను స్వయంగా ఓ రైతుగా పూర్తి కార్యదీక్షత చేపట్టానని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇందుకోసం అనేక సార్లు ఫ్యాక్టరీని పరిశీలించానని చెప్పారు. గుజరాత్‌లో పాలకు కురియన్ మాదిరిగా.. రాష్ట్రంలో ఆయిల్‌పామ్‌కి తుమ్మల నాగేశ్వరరావు అని అన్నారు. ఉత్తర తెలంగాణలో ఈ ఫ్యాక్టరీ.. ఆయిల్‌పామ్ సాగు చేసిన వారికి ప్రధాన కేంద్రంగా ఉండబోతుందని తెలిపారు. నేడు ముఖ్యమంత్రి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించడంతోపాటు రిఫైనరీకి శంకుస్థాపన చేస్తారన్నారు. ఆయిల్‌పామ్‌కి తుమ్మల నాగేశ్వరరావు బ్రాండ్ అంబాసిడర్ అన్నారు.

# ఆరు గ్యారంటీలపై అసెంబ్లీలో ప్రయివేటు మెంబర్ బిల్లు

హైదరాబాద్ అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కోసం అసెంబ్లీలో ప్రయివేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నిర్ణయించింది. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, న్యాయ నిపుణుల బృందం, లీగల్ సెల్‌తో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) సమావేశాన్ని నిర్వహించారు. మాజీ ఎంపీ బి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, సోమ భరత్, మోహన్‌రావు, మాజీ అడ్వకేట్ జనరల్ బిఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరు గ్యారంటీల పేర్లు చెప్పి అడ్డగోలుగా ఓట్లు వేయించుకుని అన్ని వర్గాలనూ మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు.

అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చిందని చెప్పారు. వాటికి అభయహస్తం పేరుతో చట్టబద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. 2023, డిసెంబర్ ఏడున ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేశారని వివరించారు. అదేరోజు మొదటి సంతకం ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే దస్త్రంపై ఆయన తొలి సంతకం చేశారని గుర్తు చేశారు. వారం రోజుల తర్వాత ఉభయసభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగంలోనూ ఆ అంశాన్ని ఉంచారని వివరించారు. రెండున్నరేండ్లయినా ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆ దస్త్రం కనిపించడం లేదన్నారు.

రాష్ట్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తేవడానికే ప్రయివేట్ మెంబర్ బిల్లును శుక్రవారం ప్రవేశపెడతామని వివరించారు. స్పీకర్ కార్యాలయాన్ని, మండలిలో చైర్మెన్ కార్యాలయాన్ని కలిసి ఈ బిల్లును అనుమతించాలని కోరతామన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపైన కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈ ప్రయివేట్ మెంబర్ బిల్లును సభలో అనుమతించాలని డిమాండ్ చేశారు. గతంలో ఎన్టీఆర్ హయాంలో ప్రయివేటు మెంబర్ బిల్లును ప్రభుత్వం ఆమోదించి ప్రజల పట్ల చిత్తశు



ద్ధిని చాటుకుందని గుర్తు చేశారు. ప్రయివేట్ మెంబర్ బిల్లును ప్రభుత్వాలు ఆమోదించే సాంప్రదాయం రాష్ట్రంలో ఉందన్నారు. ఆరు గ్యారంటీల అమలు కోసం తాము పెడుతున్న ప్రయివేటు మెంబర్ బిల్లును కాంగ్రెస్ ఆమోదించాలని డిమాండ్ చేశారు.

బీజేపీ కూడా మద్దతివ్వాలని కోరారు. అధికార పక్షం, ప్రతిపక్షం కోరుతున్నందున ఈ బిల్లు ఆమోదం సులభంగా జరుగుతుందని వివరించారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత వస్తేనే మహిళలకు నెలకు రూ.2,500, ఆసరా పెన్షన్లు రూ.నాలుగు వేలకు పెంపు, వికలాంగుల పెన్షన్ రూ.ఆరు వేలకు పెంపు, రైతుభరోసా ఏడాదికి రూ.15 వేలు చెల్లింపు, కౌలు రైతులకు రూ.15 వేలు ఆర్థిక సాయం, విద్యార్థులకు రూ.ఐదు లక్షల వరకు విద్యా భరోసా కార్డులు అమలవుతాయని చెప్పారు. వాటికి చట్టబద్ధత కల్పిస్తున్నందున ప్రజలకు హక్కుగా మారుతుందని అన్నారు. ఒకవేళ అమలు చేయకుంటే కోర్టును ఆశ్రయించడానికి అవకాశముంటుందన్నారు. వాటిని ఇవ్వకుండా ఎగ్గొట్టడానికి అవకాశం ఉండబోదని చెప్పారు. ప్రయివేటు మెంబర్ బిల్లుకు మద్దతు కోసం అవసరమైతే సభ్యులందరికీ లేఖ రాస్తామని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎమ్మెల్యేలపై ప్రజలు ఒత్తిడి తేవాలని కోరారు.

# మూడు దశల్లో ఆలయ అభివృద్ధి



హైదరాబాద్ అమృత్ తెలంగాణ: భద్రాచలంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మూడు దశల్లో అక్కడి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. ఆ మేరకు ప్రణాళికలు రూపొందించాలని ఆయన ఉన్నతాధికారులను ఆదేశించారు. భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోగల ఆయన నివాసంలో జరిగిన ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, బలరాం నాయక్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...ఇప్పటి వరకు పూర్తయిన భూసేకరణకు అనుగుణంగా ఆలయ అభివృద్ధికి సంబంధించిన పలు డిజైన్లను పరిశీలించారు. ఆలయ సహజత్వానికి భంగం కలగకుండా పూర్తిగా ఆగమశాస్త్రానుసారం పనులు చేపట్టాలని కోరారు. వచ్చే గోదావరి పుష్కరాల నాటికి చేయగలిగిన పనులను ముందుగా గుర్తించాలని, ఆ అంచనాలతో తొలి దశ అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

పుష్కరాల ప్రణాళికలకు అనుగుణంగా ఆలయ సమీపంలోని ఘాట్ల నిర్మాణం, అభివృద్ధి ఉండాలంటూ దిశా నిర్దేశం చేశారు. 2027 మార్చి 31 నాటికి తొలిదశ పనులు పూర్తి కావాలని అన్నారు. పుష్కరాలు ముగిసిన అనంతరం మిగతా పనులు పూర్తి చేసేందుకు ఇప్పుడే ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

# ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం మాది..ప్రారంభం మీదా?

సిద్దిపేట :అమృత్ తెలంగాణ: ‘మాదేమో శ్రమ ఫలితం.. మీదేమో ప్రారంభ శిలాఫలకమా? ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం మేము పూర్తి చేస్తే ప్రారంభం మాత్రం మీరు చేస్తారా?’ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 22న సిద్దిపేటకు ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన రాసిన బహిరంగ లేఖను శనివారం క్యాంపు కార్యాలయంలో విలేకరుల ఎదుట విడుదల చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రతిఫలమే ఈ పామాయిల్ ఫ్యాక్టరీ అని.. కాళేశ్వరంను కూలేశ్వరంగా మాట్లాడిన చేతుల మీదుగా ఈ ఫ్యాక్టరీ ప్రారంభించడం శోచనీయమని అన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీకి రూ.300 కోట్ల నిధుల కేటాయింపులు జరిగాయన్నారు.

నర్మెట్ట గ్రామ రైతుల సహకారంతో



టీజీఐఐసీ ద్వారా 62 ఎకరాల భూమిని ఫ్యాక్టరీ నిర్మాణం కోసం సేకరించామన్నారు. ఫ్యాక్టరీ ఏర్పాటు, పామాయిల్ తోటల సాగులో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని విమర్శించారు. ఇన్నాళ్లు తమ నియోజకవర్గాన్ని పట్టించుకో లేదని, గతంలో తాను ఆరోగ్య శాఖ మంత్రిగా మం జూరు చేసి నిర్మించిన సెంట్రల్ డ్రగ్ స్టోర్, ఆయుష్ హాస్పిటల్, ప్రైమరీ హెల్త్ సెంటర్, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లను ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తున్నారంటూ విమర్శించారు. అదేవిధంగా కక్షతో రద్దు చేసిన సిద్దిపేట అభివృద్ధి పనులకు సంబంధించిన రూ.1070 కోట్ల నిధులు తిరిగి ఇవ్వాలనీ, సిద్దిపేట నియోజకవర్గంలో రుణమాఫీ కాని సగం మంది రైతులకు రుణమాఫీ చేయాలని, మూడుసార్లు ఎగ్గొట్టిన రైతు భరోసా నిధులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

**22,819 మంది రైతులకు రుణమాఫీ కాలేదు**

సిద్దిపేట నియోజకవర్గంలో 22,819 మంది రైతులకు రుణమాఫీ కాలేదని.. తమ రైతులకు సంబంధించిన దాదాపు రూ.300 కోట్ల రుణమాఫీ నిధులను విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. మూడుసార్లు ఎగ్గొట్టిన దాదాపు రూ.170 కోట్ల రైతుభరోసా డబ్బులను ఇచ్చి వెళ్తారని రైతులు ఆశపడుతున్నారంటూ సీఎంను ఉద్దేశించి అన్నారు.


# నగదు రహిత ఆరోగ్య భద్రత పథకానికి రూ.22 కోట్లు




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నగదు రహిత ఆరోగ్య భద్రత పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో భట్టి విక్రమార్క ప్రకటించిన విషయం విదితమే. దానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 73ని జారీ చేసింది. దానికి సంబంధించి ప్రాథమికంగా 22 కోట్ల రూపాయలను 2025-26 బడ్జెట్‌లో కేటాయించింది. రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్టు ద్వారా ప్రభుత్వ ఆస్పత్రులతో పాటు రాష్ట్ర సర్కారు గుర్తించిన 421 ప్రయివేటు ఆస్పత్రుల్లో 1,998 వ్యాధులకు ఈ పథకం ద్వారా ఉచితంగా చికిత్స పొందొచ్చు. రాష్ట్ర సర్కారు డిజిటల్ హెల్త్ కార్డులను కూడా అందజేయనున్నది.

# ముధోల్ నియోజకవర్గానికి 70 కోట్ల నిధుల మంజూరు

## సి. సి. రోడ్లు డ్రైనేజీ కి 17 కోట్ల నిధులు
## గ్రామ గ్రామ న సర్పంచ్ లకు, నాయకులకు ఒకే సారి ప్రొసీడింగ్స్ అందజేత వివరాలు వెల్లడించిన పవార్ రామరావ్ పటేల్ గారు...



ముధోల్ డ్రైనేజీల నిర్మాణానికి నిధుల యొక్క ప్రొసీడింగ్ కాపీని అందజేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్



ఓలా గ్రామస్తులకు ప్రొసీడింగ్ కాపీ అందజేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా ముధోల్ మార్చ్ 21 అమృత్ తెలంగాణ ముధోల్ నియోజకవర్గంలో ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు తన కోటాలో 70 కోట్ల నిధులు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు. శనివారం బైంసాలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో నియోజకవర్గం లోని ఆయా గ్రామాల సర్పంచులకు కుంటాల 20 లక్షలు, బుజ్జూర్ 45 లక్షలు, మలేగం 22 లక్షలు, కరెగాం 6 లక్షలు , కనకపూర్ 12 లక్షలు, , సుంక్లీ 9 లక్షలు ఎఎ రోడ్డు, పొలం బాటలో 15 లక్షలు, కిస్టాపూర్ 19 లక్షలు, ఓలా 5 లక్షలు, చింతల బోరి 1కోటి , దేగం 15 లక్షలు, మంజీరీ 12 లక్షలు, అంతర్ణి 5 లక్షలు ప్రొసీడింగ్ కాపీలు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయా గ్రామాల్లో సీసీ రోడ్లు డ్రైనేజీల నిర్మాణానికి 17 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది అన్నారు. పొలం బాట ద్వారా 8 కోట్ల రూపాయల నిధులు, మహిళా సమైక్య భవనాలు, గ్రామపంచాయతీ భవనాలకు, అంగన్వాడి భవనాలకు 45 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడితే సమస్యల పరిష్కారం అవుతుందన్నారు. సర్పంచులు అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. అదేవిధంగా పలుమార్లు సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించడంతో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు ఇస్తామని ఈసారి బడ్జెట్లో తెలియజేయడం శుభ సూచకమన్నారు. 28ప్యాకేజీ పనులు పూర్తయితే నియోజకవర్గంలో 50 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. గత సంవత్సరం గ్రామాల అభివృద్ధికి 100 కోట్ల రూపాయల నిధులు తేవడం జరిగిందని, ఈసారి 70 కోట్ల నిధులు వెచ్చించామన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, సర్పంచుల సంఘం అధ్యక్షులు పండితరావు పటేల్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని సర్పంచుల సంఘం తరపున కృతజ్ఞతలు చెబుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయున్ని సన్మానించిన పార్లమెంట్ సభ్యుడు గెడ్డం నగేష్ ...



రిటైర్మెంట్ కాబోతున్న ఆశ్రమ పాట శాల ప్రధానోపాధ్యాయులు అంబారావును ఘనంగా సన్మానిస్తున్న ఉమ్మడి జిల్లా ఎంపీ గెడెం నగేష్,

ఆదిలాబాద్ జిల్లా నేరేడుగొండ మార్చ్ 21అమృత్ తెలంగాణ నేరేడిగొండ మండలం కుంటాల గ్రామంలో గల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబారావు, రిటైర్మెంట్ కాబోతున్న సందర్భంగా ఆయనను ముందస్తుగా మర్యాదపూర్వకంగా కలిసిన అదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఎంపి గేడం నగేష్, మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఎందరికో విద్యను బోధించి నిరుపేద విద్యార్థులు చదివే ఆశ్రమ పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దిన వ్యక్తిగా ఉమ్మడి జిల్లాలోనే పేరు ప్రతిష్టలు తెచ్చుకున్న వ్యక్తిని సన్మానించడం గర్వంగా ఉందని అన్నారు రిటైర్మెంట్ రోజు కొన్ని అనివార్య కారణాలవల్ల ఢిల్లీలో పార్లమెంటు సమావేశాల్లో పాల్గొంటున్న కాబట్టి రిటైర్మెంట్ ఫంక్షన్ కు హాజరయ్యే అవకాశం లేకపోవడంతో ముందస్తుగా మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు

తెలిపి నిరంతరం విద్యార్థులకు చదువును నేర్పించిన గురువు తన శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్







రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా బైంసా మార్చ్ 21 అమృత్ తెలంగాణ బైంసా పట్టణంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం ల కు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ శుభాకాంక్షలు తెలియజేశారు. బిజెపి నాయకులు ఫిరోజ్ ఖాన్ ఇంటి వెళ్లి పండుగ సంబరాల్లో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ తుమ్మోల్ల దత్తాత్రి ని, కౌన్సిలర్ లను, సర్పంచ్ లను నాయకులను సన్మానించారు.. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ ఖుతిజా ఇద్రిజ్ బేగ్ నివాసం లో, మీర్జాపూర్ గ్రామం లోని మాజీ ఎం. పి. పి. అబ్దుల్ రజాక్ ఇంట్లో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆదిలాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్

## ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు లింగంపల్లి చంద్రయ్య మాట్లాడుతూ

అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఎస్సీ సెల్ విభాగ నాయకులు కార్యకర్తలు బలంగా పనిచేస్తూ ముందుండాలని కాంగ్రెస్ పార్టీతోనే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు న్యాయం జరుగుతుందని మండల ఎస్సీ సెల్ నాయకులు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రతి సమస్యలో ముందుండి పోరాడి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం రాష్ట్ర చైర్మన్ కవంపల్లి సత్యనారాయణ మరియు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు లింగంపల్లి చంద్రయ్య అధ్యక్షతన నూతన ఎస్సీ సెల్ మండల అధ్యక్షుల నియమగాలను త్వరలోనే చేపడతామని ఈ సమావేశంలో డిసిసి నరేష్ జాదవ్ పేర్కొన్నారు ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ విభాగం నాయకులు, దుర్గం శేఖర ఆర్టిఏ దూడ రాజేశ్వర్, కొత్తూరి లక్ష్మణ్, బిక్కీ గంగన్న, మేకల జితేందర్, పుంద్ర నర్సింలు, నడుకుంటి ప్రభాకర్,ఎ. లక్ష్మన్న, పొట్ట అశోక్,ఆశన్న, అదవాలే రేఖ ఎస్సీ విభాగం మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



లింగంపల్లి చంద్రయ్యను సన్మానిస్తున్న డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ పక్కన దుర్గం శేఖర్

# ఎమ్మెల్యే ను సన్మానించిన బాసర ట్రిపుల్ ఐటి విద్యార్థులు....



ఎమ్మెల్యే రామారావు పటేల్ ను సన్మానించిన త్రిబుల్ ఐటీ విద్యార్థులు

నిర్మల్ జిల్లా బాసర మార్చ్ 21 అమృత్ తెలంగాణ అసెంబ్లీ లో బాసర ట్రిపుల్ ఐటి సమస్యలపై ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ మాట్లాడినందుకు ట్రిపుల్ ఐటి విద్యార్థులు శాలువా తో సన్మానించారు. శనివారం భైంసా లోని ఎమ్మెల్యే నివాసం లో వారు కలిశారు. అసెంబ్లీ సాక్షిగా తమ సమస్యలను విన్నవించి, ప్రభుత్వ దృష్టికి తెచ్చినందుకు వారు ధన్యవాదములు తెలిపారు.. ట్రిపుల్ ఐటి అభివృద్ధి కి, తమ సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తున్న ఎమ్మెల్యే సేవలను ఎప్పటికి గుర్తించుకుంటామ్మన్నారు.

విద్య అభివృద్ధి కి పాటు పడుతూ పేద విద్యార్థుల సంక్షేమానికి పాటు పడుతున్న అయన తమకు ఎల్లవేళలా అండగా ఉండాలని ఆకాంక్షించారు..

# భైంసా లో ప్రశాంతంగా ముగిసిన రంజాన్ ప్రార్థనలు స్వయంగా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,





అమృత్ తెలంగాణ భైంసా న్యూస్ భైంసా పట్టణంలో రంజాన్ ప్రార్థనలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. స్వయంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,ఐపీఎస్ స్వయంగా దగ్గరుండి పర్యవేక్షిస్తూ భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. రంజాన్ పండుగ సందర్భంగా భైంసా పట్టణంలోని ఈద్గా వద్దకు పెద్ద ఎత్తున ప్రార్థనలు చేసుకోవడానికి ముస్లిం సోదరులు వచ్చారు. ఈ గుంపులో ముగ్గురు చిన్నారులు తప్పిపోయారు. దీంతో వెంటనే అక్కడే ఈద్గా వద్ద ఉన్న జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, స్వయంగా అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసి, చిన్నారులను త్వరగా గుర్తించి క్షేమంగా కుటుంబాలకు చేర్చేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించి, చిన్నారులకు చాక్లెట్లు పంచి రంజాన్ శుభాకాంక్షలు తెలియ జేశారు. తప్పిపోయిన చిన్నారుల కొరకు లిపోలీస్ ఔట్ పోస్ట్ పెట్టటం జరిగింది. ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూశారు. జిల్లాల్లో ముస్లిం ప్రార్థనలు అంతా ప్రశాంతంగా ముగిసాయి. ఈ పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ తో పాటు ఏ ఎస్పీ సాయి కిరణ్, ఇన్స్పెక్టర్లు మల్లేష్,ప్రవీణ్ కుమార్, సాయి కుమార్, ఎస్.ఐ అశోక్, ఆర్.ఎస్.ఐ లు రవి,సాయి కృష్ణ,ఇంకా సిబ్బంది ఉన్నారు.

# చనగ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



అమృత్ తెలంగాణ తలమడుగు న్యూస్ తాంసి మండల కేంద్రంలో మార్కుఫెడ్ ద్వారా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన చనగ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పుస్తెల తాడు లాక్కెళ్లిన దొంగల అరెస్ట్


రాజన్న సిరిసిల్ల : అమృత్ తెలంగాణ: మహిళ మెడలో నుండి పుస్తెలతాడు లాక్కెళ్ళిన ఇద్దరు దొంగలను అరెస్టు చేసినందుకు తరలించినట్లు సిఐ శ్రీనివాస్ తెలిపారు. సిఐ కథనం ప్రకారం.. ఈ నెల 17న రాత్రి పట్టణంలోని సాయి నగర్ లో మేరుగు లత అనే మహిళ తన ఇంటి నుంచి బయటకు వచ్చింది. ఈ క్రమంలో జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తుర్కాసినగర్ కు చెందిన సయ్యద్ మౌలానా, కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెదిరే గ్రామానికి చెందిన మంగురు ప్రకాష్ యాదవ్ అనే ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి లత మెడలోని బంగారు గొలుసును బలవంతంగా తెంపుకొని పరారయ్యారు. వెంటనే బాదితలు మాకు సమాచారం అందించారని తెలిపారు. మేమే మా సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని సీసీ కెమెరాలు ఆధారంగా నిందితులను పట్టుకున్నామని సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు.



# భూపతిపూర్ పద్మశాలి సేవాసంఘానికి విరాళం

రాయికల్ : అమృత్ తెలంగాణ:మండలంలోని భూపతిపూర్ గ్రామ పద్మశాలి సేవాసంఘ అభివృద్ధికి జగిత్యాల శ్రీ మిత్ర హాస్పిటల్ వైద్యుడు వాసాల శ్రీధర్ తమ వంతు సహకారంగా రూ.1 లక్ష విరాళాన్ని ప్రకటించారు. ఈ విరాళాన్ని తన తండ్రి లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థంగా అందజేస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ శ్రీధర్ సేవా భావాన్ని ప్రశంసిస్తూ పద్మశాలి సేవాసంఘ సభ్యులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు కటుకం సతీశ్,మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్,సంఘ పెద్దలు మామిడాల నర్సయ్య,బోగ సత్తయ్య,వాసాల రాములు,బోగ లక్ష్మీనారాయణ,జక్కుల రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్





సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యులు అనిల్ జాదవ్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ పౌరవదేవికి పాదయాత్రగా వెళ్తున్న ప్రేమ్సింగ్ మహరాజ్ మరియు సేవాలాల్ మహరాజ్ భక్తులకు మాజీ సర్పంచ్ రవి నాయక్ గుడిహత్నూర్ లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఆడే గజేందర్... మందిరానికి మెట్ల నిర్మాణానికి రూ.2.50 లక్షలతో భూమిపూజ

## ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కట్టుబడి ఉంటా – ఆడే గజేందర్



ఆడే గజేందర్ ను సన్మానిస్తున్న గ్రామస్తులు



భూమి పూజ చేస్తున్న ఆడే గజేందర్ దృశ్యం

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ వారం రోజుల క్రితం సోనాల మండలంలోని సాకేరా గ్రామంలో జరిగిన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో మందిరానికి వెళ్లేందుకు మెట్లు నిర్మిస్తామని హామీ ఇచ్చిన ఆయన, నేడు ఆ పనులకు శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా సాకేరా గ్రామంలోని మందిరానికి వెళ్లే మార్గంలో మెట్ల నిర్మాణానికి రూ. 2.50 లక్షలతో భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ జాదవ్ మోతి సింగ్‌తో కలిసి ఆడే గజేందర్ భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి మరియు భక్తులకు సౌకర్యాలు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కట్టుబడి ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్,బోథ్ సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ మహేందర్, గ్రామ ఉప సర్పంచ్ రాథోడ్ భీంరావు, గ్రామ నాయక్ జాదవ్ శ్రవణ్, కరోబారి ఆడే రవీందర్,డావ్ పండిత్ పవర్,మాజీ ఎంపీటీసీ రాయలు,పూజారి గౌతం మహారాజ్,శ్రీరాం మహారాజ్, నాయకులు రామచందర్,నానాజీ,బారె నాగేందర్,బొజ్జ సాయన్న, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి,యండి సద్దాం,చందు,చౌహాన్ మోతీలాల్, జాదవ్ నరేందర్,కిషోర్. తదితరులు ఉన్నారు

# గృహ వినియోగ గ్యాస్‌ను వాణిజ్య అవసరాలకు వినియోగించవద్దు

## వాణిజ్య సముదాయాల వద్ద అవగాహన సమావేశం వన్ టౌన్ సీఐ బి సునీల్ కుమార్.







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ పట్టణంలో గృహ వినియోగానికి కేటాయించిన ఎల్పీజీ (LPG) గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు అక్రమంగా వినియోగిస్తున్న ఘటనలు గమనించబడిన నేపథ్యంలో, ఈరోజు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వాణిజ్య సముదాయాల వద్ద అవగాహన కల్పించబడింది. ఈ అవగాహన సదస్సులో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ బి. సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ బి. సునీల్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం సబ్సిడీతో ప్రజలకు అందిస్తున్న గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు మరియు ఇతర వ్యాపార సంస్థల్లో వినియోగించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. ఇటువంటి చర్యలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమే కాకుండా ప్రజల ప్రాణ భద్రతకు కూడా ముప్పు కలిగిస్తాయని తెలిపారు. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగించడం వల్ల గ్యాస్ లీకేజీ, అగ్ని ప్రమాదాలు వంటి ప్రమాదాల అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలను పాటించాలని సూచించారు. ఇకపై ఎవరైనా గృహ వినియోగ గ్యాస్‌ను అక్రమంగా వాణిజ్య ప్రయోజనాలకు వినియోగిస్తున్నట్లు గుర్తిస్తే, వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా తమ పరిసరాల్లో ఇటువంటి అక్రమ వినియోగం గమనించినట్లయితే వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాజ భద్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పోలీసు సిబ్బంది, హోటల్ యజమానులు మరియు స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నాగనాథ్, అశోక్, అఖిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేద్దాం



మిడ్జిల్ అమృత్ తెలంగాణ: మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేద్దామని, రాజకీయాలకతీతంగా గ్రామ అభివృద్ధి చేసుకుందామని సర్పంచ్ మహేశ్వరి మల్లేష్ అన్నారు. శనివారం మండలంలోని కంచనపల్లి గ్రామంలో మహిళా సంఘం నూతన భవన నిర్మాణానికి ఉపసర్పంచ్ లక్ష్మమ్మ ఐలయ్యతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అందించాలని చెప్పారు. గ్రామంలో సమస్యలన్నీ పరిష్కరించే విధంగా గ్రామపంచాయతీ సభ్యులు సహకరించాలని కోరారు. అందరి సహకారం ఉంటేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని , ఎన్నికల అప్పుడే రాజకీయాలు చేయాలని ఎన్నికల తర్వాత అభివృద్ధిపై పాలకవర్గం దృష్టి పెట్టాలని అన్నారు. గ్రామంలోని అన్ని వార్డులను అభివృద్ధి చేసుకుందామని, ప్రభుత్వం నుంచి వచ్చే అభివృద్ధి పనులను కలిసి పని చేసుకుందామని తెలిపారు. మహిళా సంఘం భవనం త్వరగా పూర్తి చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కృష్ణయ్య, వార్డ్ నెంబర్ చెన్నయ్య, పాండు ,నాగ పుష్ప అశోక్, అరుణ ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శంకరయ్య, నాగయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శీను, నరసింహులు గౌడ్, వెంకటయ్య, నాగరాజు ,లింగం, భీమయ్య, పాల్గొన్నారు.

# అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు జి నగేష్ వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు



అదిలాబాద్ ఎంపీ జి నగేష్ కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ కుంటల వాటర్ఫాల్ గ్రామస్తులు ఎంపీ గెడెం నాగేష్ రావడం జరిగింది అదేవిధంగా గ్రామస్తులు వాళ్ల తట్ నుంచి మాకు కొన్ని ప్రాబ్లమ్స్ ఉన్నాయని వినతి పత్రం అందజేశారు కుంటల వాటర్ఫాల్ గురించి అదే విధంగా గ్రామ డెవలప్మెంట్ గురించి ఊరు పెద్దలు గ్రామ సర్పంచ్ గ్రామ అభివృద్ధి గురించి ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# బోథ్ పట్టణ కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్





ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలియజేస్తున్న ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా పండుగలను జరుపుకోవడం ద్వారా సామాజిక సౌభ్రాతృత్వం మరింత బలపడుతుంది – ఆడే గజేందర్ రంజాన్ మాసం సహనం, త్యాగం, ప్రేమ మరియు సౌహార్దానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించడంలో ఈ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా పండుగలను జరుపుకోవడం ద్వారా సామాజిక సౌభ్రాతృత్వం మరింత బలపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ముస్లిం పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు

# రైతులు తీవ్ర నిర్ణయాలు తీసుకోవద్దు.. ధైర్యంగా ఉండండి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లాలో సోయాబీన్ కొనుగోళ్లకు సంబంధించి రైతులకు చెల్లింపులు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మహత్యల వంటి తీవ్ర నిర్ణయాలకు దూరంగా ఉండాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పంటల సాగు లేదా ఇతర సమస్యలపై వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు (AEO), వ్యవసాయ అధికారులు (AO)లను సంప్రదించి తగిన సలహాలు పొందాలని సూచించారు. మానసిక ఒత్తిడితో బాధపడుతున్న రైతులు, వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వం అందిస్తున్న టెలీ-మానస్ (Tele-MANAS) హెల్ప్‌లైన్ 14416 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ నంబర్‌కు కాల్ చేసి నిపుణులైన కౌన్సిలర్ల ద్వారా ఉచిత సలహాలు పొందవచ్చని తెలిపారు. గ్రామ స్థాయిలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఈ సేవలపై అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల ఆదిలాబాద్ గ్రామీణ మండలం అర్లి (బి) గ్రామానికి చెందిన రైతు తుడుం గణపతి ఆత్మహత్య ఘటనపై స్పందించిన కలెక్టర్, గత నవంబర్ 18, 2025న గణపతి తీసుకువచ్చిన సోయాబీన్‌లో తేమ శాతం ఎక్కువగా ఉండటంతో ఆరబెట్టి మళ్లీ తీసుకురావాలని అధికారులు సూచించినట్లు తెలిపారు. అనంతరం పట్టి నంబర్ 25ఖ133ు2324 ద్వారా 40 క్వింటాళ్ల సోయాబీన్‌ను రూ. 2,13,120లకు కొనుగోలు చేసినట్లు వివరించారు. అదేవిధంగా, కుటుంబ సభ్యుల పేర్లపై 27 క్వింటాళ్లు (రూ. 1,43,856), 14 క్వింటాళ్లు (రూ. 74,592) కొనుగోలు చేసి, మొత్తం 81 క్వింటాళ్ల సోయాబీన్‌కు సంబంధించిన మొత్తం చెల్లింపులు వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా న్యాయం జరిగేలా చర్యలు ప్రారంభించామని తెలిపారు. త్రీ-మెన్ కమిటీ ఆధ్వర్యంలో పూర్తి స్థాయి విచారణ జరిపించి, నివేదిక ఆధారంగా నిబంధనల ప్రకారం పరిహారం అందేలా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు.

# రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ కలీంను మర్యాదపూర్వకంగా కలిశారు





అమృత్ తెలంగాణఆదిలాబాద్ న్యూస్ రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ కలీంను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదిలాబాద్ పట్టణంలోని శాంతినగర్ లో ఉన్న అధికారి నివాసానికి వెళ్లిన కలెక్టర్, ఆయన కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలీంకలెక్టర్‌కు ఘనస్వాగతం పలికారు. రంజాన్ పర్వదిన ప్రత్యేకతలను వివరించగా, కలెక్టర్ ఆసక్తిగా తెలుసుకున్నారు. అనంతరం ముస్లిం సోదరుల పవిత్ర పండుగ ప్రాముఖ్యత, జిల్లాలో కొనసాగుతున్న సామరస్య వాతావరణంపై పరస్పరం చర్చించారు.పండుగ వేళ కలెక్టర్ స్వయంగా నివాసానికి విచ్చేసి శుభాకాంక్షలుతెలపడం పట్ల అబ్దుల్ కలీం కృతజ్ఞతలు తెలిపారు.

# బైరంపల్లిలో బంగారం, వెండి చోరీ

మిడ్జిల్ :అమృత్ తెలంగాణ: మండలంలోని బైరంపల్లి గ్రామంలో తాళం వేసిన ఇంట్లో వెండి, బంగారం రూ.4000 నగదు చోరీ అయిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. బైరంపల్లి గ్రామనికి చెందిన బండారి జయమ్మ శుక్రవారం రాత్రి భోజనం చేసి ఇంట్లో పండుకున్నారు. శనివారం తెల్లవారుజామున ఉదయం 6 గంటలకు చూడగా ఇంట్లో ఒక గది తలుపులు తెరుచుకుని ఉన్నాయి. లోనికి వెల్లి చూడగా బీరువా తెరిసి ఉండడంతో ఇంట్లో నుండి 2 తులాల వెండి ఉంగరాలు, అర్ధతులం బంగారం, 14 తులాల వెండి గొలుసులు, రూ.4000 గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారని జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివనాగేశ్వర్ నాయుడు చెప్పారు.

# జిల్లాలో గ్యాస్ కొరత లేదు -- పానిక్ బుకింగ్‌లు వద్దు

## డొమెస్టిక్ సిలిండర్ల దుర్వినియోగంపై కఠిన చర్యలు జిల్లా కలెక్టర్ రాజర్షి షా




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల కొరత లేదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు తగినంత గ్యాస్ నిల్వలో ఉండటంతో సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగుతోందని శనివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. గ్యాస్ కొరతపై వ్యాపిస్తున్న పుకార్లను నమ్మవద్దని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనవసర భయాందోళనలకు లోనై పానిక్ బుకింగ్‌లు చేయడం వల్ల ఇతర వినియోగదారులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. బుకింగ్ చేసిన వినియోగదారులకు నిర్ణీత గడువులోపు డోర్ డెలివరీ ద్వారా సిలిండర్లు అందజేయబడుతున్నాయని తెలిపారు. గ్యాస్ సిలిండర్ కోసం ఏజెన్సీల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని, అవసరమైనప్పుడు మాత్రమే బుకింగ్ చేసుకోవాలని సూచించారు. అలాగే, ప్రభుత్వం రాయితీపై గృహ అవసరాలకు అందిస్తున్న డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు మళ్లించడం చట్టరీత్యా నేరమని కలెక్టర్ హెచ్చరించారు. ఇటువంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఇప్పటికే నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాలో అక్రమ గ్యాస్ వినియోగాన్ని అరికట్టేందుకు విజిలెన్స్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్యాస్ సరఫరా, డెలివరీలో ఆలస్యం లేదా ఇతర సమస్యలు ఎదురైతే ప్రజలు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని సూచించారు. ఇందుకోసం టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 1939 అందుబాటులో ఉందని తెలిపారు. ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మకుండా అధికారిక సమాచారం ఆధారంగా మాత్రమే స్పందించాలని, జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# తండ్రి మందలించాడని యువతి ఆత్మహత్య



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:తండ్రి మందలించాడని మనస్తాపంతో యువతి బలవన్మరణానికి పాల్పడింది. యువతి ఆత్మహత్య ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. రెండో పట్టణ ఎస్‌ఐ కిరణ్‌కుమార్ కథనం ప్రకారం.. మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి పట్టణం సుభాష్‌నగర్‌బస్తీకి చెందిన లింగంపల్లి లావణ్య, శ్రీనివాస్‌లకు ఒక కుమారుడు, కూతురు వర్షిత(19) సంతానం. ఇటీవలే వర్షిత ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసింది. స్నేహితుడికి ఇంట్లో నుంచి కొంత ఆర్థిక సాయాన్ని చేసింది. డ్రైవర్‌గా పనిచేస్తున్న తండ్రి తమ ఆర్థిక పరిస్థితే బాగా లేనప్పుడు ఎందుకు ఇచ్చావంటూ మందలించాడు. ఏనాడూ మందలించని తండ్రి కోపగించుకోవడంతో మనస్తాపానికి గురైన ఆమె బుధవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో బాత్‌రూంలోకి వెళ్లి ఉరేసుకుంది. వెంటనే బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని ఎస్‌ఐ వివరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. జీవితాల్లో వెలుగులు నింపాలని నేత్రదానం మున్సిపల్ ఛైర్‌పర్సన్ దావ స్వాతి వర్షిత కుటుంబ సభ్యులకు నేత్రదానం గురించి వివరించారు. కుటుంబసభ్యులు అందుకు అంగీకరించి నేత్రదానానికి ముందుకు వచ్చారు. సదాశయా ఫౌండేషన్ సహకారంతో ఎల్‌వీ.ప్రసాద్ ఐ బ్యాంక్ సిబ్బంది ప్రదీప్ ఆధ్వర్యంలో నేత్రాలను స్వీకరించారు. సమాజహితం కోసం పుట్టెడు దుఃఖంలోనూ వర్షిత తల్లిదండ్రులు ముందుకు రావడం హర్షణీయమని జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ తెలిపారు.

# చికిత్స పొందుతూ కుప్టి సర్పంచ్ పొడుగంటి గంగారం మృతి

కుభీర్ :అమృత్ తెలంగాణ: మండలంలోని కుప్టి గ్రామా సర్పంచ్ పొనుగంటి గంగారాం శుక్రవారం చికిత్స పొందుతూ మృతి చెందారు.భైంసా పట్టణంలోని బస్సు డిపో సమీపంలో బ్రిడ్జిపై జనవరి 20 న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గంగారం ను నిజామాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందించారు. సర్పంచ్ పొనుగంటి గంగారం ఆరోగ్యం మెరుగుపడడంతో గత వారం రోజుల కిందట స్వగ్రామమైన కుప్టి గ్రామానికి తీసుకువచ్చారు. శుక్రవారం ఉదయం ఆరోగ్యం క్షీణించడంతో వెంటనే భైంసా లోని ప్రైవేట్ ఆస్పత్రిలోకి తరలించారు అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు.

# వాణిజ్య అవసరాలకు డొమెస్టిక్ సిలిండర్ల వినియోగం: విజిలెన్స్ దాడులు

## సిలిండర్లు స్వాధీనం ఒకరిపై కేసు నమోదు.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లాలో గృహ అవసరాల కోసం ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు మళ్లిస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై అధికారులు ఉక్కుపాదం మోపారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశాల మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనీలో సివిల్ సప్లై, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి.

తనిఖీల సందర్భంగా గృహ వినియోగానికి మాత్రమే అనుమతించిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు వాణిజ్య కార్యకలాపాల్లో వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉపయోగిస్తున్న సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు.

టీచర్స్ కాలనీ రోడ్ నంబర్ 16లోని ఓ ప్రాంగణంలో రాజస్థాన్‌కు చెందిన వ్యక్తులు బాదం మిల్క్, ఐస్‌క్రీమ్, వివిధ రకాల స్వీట్ల తయారీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు తనిఖీల్లో బయటపడింది. ఈ కేంద్రంలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల స్థానంలో తక్కువ ధరకు లభించే గృహ వినియోగ సిలిండర్లను అక్రమంగా వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

పక్కా సమాచారంతో నిర్వహించిన ఈ దాడుల్లో అక్కడ పెద్ద సంఖ్యలో డొమెస్టిక్ సిలిండర్లు వినియోగంలో ఉన్నట్లు తేలడంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు.

స్థానికంగా గ్యాస్ సిలిండర్లను నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్న ఓ వ్యక్తిపై అధికారులు చర్యలు తీసుకున్నారు. శనివారం ఉదయం నిర్వహించిన తనిఖీలలో అతను గృహ సిలిండర్లను తన వ్యాపార కార్యకలాపాల్లో వినియోగిస్తున్నట్లు నిర్ధారణ కావడంతో, అతనిపై 6ఏ సెక్షన్ కింద కేసు నమోదు చేసి సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం రాయితీపై అందించే గృహ గ్యాస్ సిలిండర్లను హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర వ్యాపార సంస్థల్లో వినియోగించడం చట్టరీత్యా నేరమని అధికారులు హెచ్చరించారు.


ఇలాంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. వినియోగదారులు నిబంధనలు పాటిస్తూ అధికారులకు సహకరించాలని కోరారు. ఈ తనిఖీల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ భూస మహేష్, సివిల్ సప్లై అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాట్ డేనియల్ లవర్ ఇంతందంగానా?



2021లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ బ్లాక్ బస్టర్ హిట్ 'భీమ్లా నాయక్'తో టాలీవుడ్ లో అడుగుపెట్టింది సంయుక్త మీనన్. ఇందులో ఆమె రానా దగ్గుబాటి సరసన కథానాయికగా నటించింది. అందానికి అందం నటప్రతిభ ఉన్న నాయికగా పేరు తెచ్చుకుంది. డేనియల్ (రానా) వైఫ్ పాత్రలో డైనమిక్ నటనకు ప్రశంసలు అందుకుంది. 2022లో పృథ్వీరాజ్ 'కడువ'తో బ్లాక్ బస్టర్ ని అందుకుంది. ఇప్పుడు ధనుష్ ద్విభాషా చిత్రం వాతి .. కళ్యాణ్ రామ్ పాన్ ఇండియా మూవీ 'బింబిసార'.. కన్నడలో గాలిపాట 2 చిత్రాల్లో నటిస్తోంది. కెరీర్ పరంగా క్షణం తీరిక లేనంత బిజీ అయిపోయింది సంయుక్త. 2016లో పాప్ కార్న్ చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన సంయుక్త సూపర్ హిట్ చిత్రం 'తీవండి'లో తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. 2021లో వెల్లం-ఆనుమ్ పెన్నుమ్ చిత్రాలతో నెమ్మదిగా నిలదొక్కుకుంది. సంయుక్త కేరళ ఫిల్మ్ క్రిటిక్స్ ఉత్తమ నటి అవార్డును అందుకుంది. భీమ్లా నాయక్ – కడువ లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాలు తనని గోల్డెన్ లెగ్ గా మార్చాయనడంలో సందేహం లేదు. సంయుక్తకు వరుస అవకాశాలు వస్తున్నాయి. ఇక ఇదే అదనుగా ఈ బ్యూటీ కూడా సోషల్ మీడియాల్లో వరుస ఫోటోషూట్లతో అదరగొడుతోంది.

# కేతిక రాంగ్ టైమ్ లో అడుగుపెట్టిందా?



కేతిక ఇండస్ట్రీలోకి వచ్చి ఇప్పటికే నాలుగేళ్లవుతుంది. కానీ ఇప్పటివరకు అమ్మడికి సాలిడ్ హిట్ పడింది లేదు. పూరీ జగన్నాధ్ కొడుకు పూరీ ఆకాష్ హీరోగా నటించిన రొమాంటిక్ సినిమాతో హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కేతిక శర్మ ఆ సినిమా డిజాస్టర్ గా నిలవడంతో పెద్దగా హైప్ తెచ్చుకోలేకపోయింది. కేతిక ఇండస్ట్రీలోకి వచ్చి ఇప్పటికే నాలుగేళ్లవుతుంది. కానీ ఇప్పటివరకు అమ్మడికి సాలిడ్ హిట్ పడింది లేదు. ఇవన్నీ చూస్తుంటే కేతిక ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన టైమ్ కరెక్ట్ కాదనిపిస్తోంది. నాలుగేళ్లుగా సినిమాలు చేస్తున్నప్పటికీ ఒక్కటి కూడా సక్సెస్ ఇవ్వకపోవడమేంటని అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఆఖరికి కేతిక రీసెంట్ గా రాబిన్‌హుడ్ సినిమాలో చేసిన ఐటెమ్ సాంగ్ కూడా ఆమెకు కోరుకున్న సక్సెస్ ను ఇచ్చి, తన కెరీర్ కు బ్రేక్ ఇవ్వలేకపోయింది. రొమాంటిక్ సినిమా తర్వాత కేతిక, నాగశౌర్యతో కలిసి చేసిన లక్ష్య, వైష్ణవ్ తేజ్ తో కలిసి చేసిన రంగ రంగ వైభవంగా కూడా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్లుగా నిలిచాయి. దీంతో తన ఆశలన్నీ ఆమె కెరీర్లోనే నటించిన బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ అయిన బ్రో సినిమాపై పెట్టుకుంటే ఆ సినిమా కూడా తన ఆశలపై నీళ్లు చల్లుతూ బాక్సాఫీస్ వద్ద ఫెయిలైంది. బ్రో సినిమా తర్వాత టాలీవుడ్ దర్శకనిర్మాతలు కేతికను పట్టించుకోవడం మానేశారు. హీరోయిన్ గా పాత్రలు తగ్గిపోవడంతో కేతిక రాబిన్‌హుడ్ లో ఐటెమ్ సాంగ్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఆ సాంగ్ చేసింది. ఆ సాంగ్ లోని కేతిక బోల్డ్ మూవ్స్ సోషల్ మీడియాలో కాంట్రవర్సీ అయినప్పటికీ, ఆ సెన్సేషనల్ సాంగ్ కూడా అమ్మడి కెరీర్ కు ఏ మాత్రం ఉపయోగపడలేకపోయింది.

# ఇస్మార్ట్ బ్యూటీ సినిమా కష్టాలు..!



నన్ను దోచుకుందువటే సినిమా తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ నభా నటేష్. హీరోయిన్ గా మొదటి సినిమాతోనే మంచి మార్కులు దక్కించుకుంది. సుధీర్ బాబు కు జోడీగా ఆ సినిమా లో నటించిన నభా నటిగా విమర్శకుల ప్రశంసలు దక్కించుకోవడం తో పాటు పెద్దల యొక్క చూపు పడేలా చేసింది. ఆ సినిమా తర్వాత బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లు వచ్చాయి. అనూహ్యంగా నభా నటేష్ యొక్క ప్రతిభ గుర్తించిన డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాద్ ఏకంగా ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఛాన్స్ ఇచ్చాడు. ఆ సినిమా సూపర్ హిట్ అవ్వడం మాత్రమే కాకుండా ఇస్మార్ట్ పోరీగా నభా నటించిన తీరు అందరిని ఆకట్టుకుంది. హీరోయిన్ గా ఆ సినిమా తో కమర్షియల్ హీరోయిన్ గా ఈ అమ్మడు నిలదొక్కు కోవడం ఖాయం అనుకుంటూ ఉండగా అనూహ్యంగా ఈ అమ్మడి కెరీర్ కు కరోనా కష్టం వచ్చి పడింది. వరుసగా సినిమాల్లో ఆఫర్లు వస్తాయని భావిస్తున్న సమయంలో అనూహ్యంగా కరోనా వల్ల మొత్తం సీన్ రివర్స్ అయ్యింది. కాస్త గ్యాప్ రావడంతో ఈ అమ్మడిని జనాలు మాత్రమే కాకుండా సినీ వర్గాల వారు కూడా పక్కన పెట్టేసినట్లుగా ఉన్నారు. అందుకే ఈమధ్య కాలంలో ఈ అమ్మడు కనీసం ఒక్కటి రెండు చిన్నా చితకా ఆఫర్లను కూడా దక్కించుకోలేక పోతుంది అల్లుడు అదుర్స్ మరియు మాస్ట్రో సినిమాల్లో నటించిన ఈ అమ్మడు కమర్షియల్ గా మళ్లీ బ్రేక్ ను దక్కించుకోలేక పోయింది

# అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

## ఈ లుక్ కోసం 10ఏళ్లు శ్రమించిన సింగర్



ఇటీవలి కాలంలో గాయనీగాయకులు కూడా ఫిట్ నెస్ ఫ్రీక్ లు గా మారుతున్నారు. అందాల కథానాయికలకు ధీటుగా తమదైన గ్లామర్ తో ఓలలాడిస్తున్నారు. హీరోయిన్లతో పోలిస్తే టూ హాట్ గా కనిపించే గాయనీమణులకు కొదవేమీ లేదు. ఇక పాప్ గాయనిగా పాపులరైన నేహాభాసిన్ పరిచయం అవసరం లేదు. జగ్ ఘూమేయా (సుల్తాన్) .. ధుంకీ (మేరే బ్రదర్ కి దుల్హన్).. పర్వా వంటి చార్ట్ బస్టర్ సాంగ్స్ పాడిన గాయనిగా తనకంటూ ఒక బ్రాండ్ ఇమేజ్ ఉంది. బ్యాండ్ మేనేజ్ మెంట్ సమయంలో తన ఫ్యాటీ స్టమక్ ని చూస్తూ చాలా సిగ్గుపడేదానిని అని నేహా ఇప్పుడు మరోసారి గుర్తుచేసుకుంది. అందాన్ని కాపాడుకునేందుకు గాయణీమనులు కూడా చాలా చేయాలి. నిరంతరం జిమ్ యోగా అంటూ పెద్ద షెడ్యూల్ ని క్రమం తప్పకుండా పాటించాలి. అప్పుడు మాత్రమే టోన్డ్ ఫిజిక్ ని మెయింటెయిన్ చేయగలరు. చాలా ఏళ్లుగా శ్రమించి నేహాభాసిన్ తన రూపాన్ని ఇప్పటికి మార్చుకోగలిగింది. మునుపటిలా బాన పొట్టతో కనిపించడం లేదు. పూర్తిగా టోన్డ్ ఫ్లాట్ స్టమక్ తో కనిపిస్తోంది. ఫిట్ బాడీతో గుబులు పుట్టిస్తోంది. ఇక తాజా ఇంటర్వ్యూలో నేహా కొన్ని సంచలన విషయాలను వెల్లడించింది. సరైన ఆకృతిలో నా పొట్ట లేనందున నేను అంతర్జాతీయ పాప్ స్టార్ ని కాలేనని అనుకునేదానిని అంటూ తన నిరాశ గురించి వెల్లడించింది. ఒకప్పుడు నేహా భాసిన్ పొట్టను చూసి వెక్కిరించేవారట. ఆమె కెరీర్ ప్రారంభ దశలో వెక్కిరింతలు.. అనుచిత వ్యాఖ్యల కారణంగా తాను చాలా మారానని తెలిపింది. బొద్దుతనం వల్ల అనారోగ్యం కూడా వెంటాడేదని వెల్లడించింది. ఇప్పుడు అద్భుతమైన రూపంతో ఆరోగ్యంగా ఉన్నందుకు సంతోషంగా ఉంది. అంతేకాదు తన శరీరాన్ని ఇలా మార్చుకోవడానికి లేదా మలుచుకోవడానికి ఏకంగా ఆమెకు ఒక దశాబ్దం పట్టిందట. నేను 2002లో %ఎ×వాా%తో నా కెరీర్ ని ప్రారంభించినప్పుడు ముఖ్యంగా మేనేజ్ మెంట్ లో చాలా బాడీ షేమింగ్ ఎదుర్కొన్నాను. ఆ తరువాత నేను 10 సంవత్సరాలు నా బరువు సమస్యల వల్ల చాలా అనారోగ్యం ఎదుర్కొన్నాను. నా శరీరాన్ని రూపాన్ని అంగీకరించేందుకు నిరంతరం పోరాడాను. నా మనసులో ఇవన్నీ పాతుకుపోయాయి" అని నేహా భాసిన్ చెప్పారు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- sigidiamruth404@gmail.com